# శ్రీ సాయిబాబా సచ్చరిత్ర

## పారాయణ గ్రంథం



# విషయసూచిక

## గురువారము పారాయణము

1. శ్రీ సాయిబాబా జీవితం
2. శిరిడీలో బాబా సాక్షాత్కారము
3. శిరిడీ మహిమలు
4. సాయిబాబా విశ్వరూపం

## శుక్రవారము పారాయణము

5. సాయిబాబా పలుకులు
6. సర్వాంతర్యామి
7. యోగమహిమ
8. సాయిబాబా- పడకబల్ల

## శనివారము పారాయణము

9. బ్రహ్మజ్ఞానం తెలుపుట
10. సాయిబాబా-వైద్యము
11. అనుజ్ఞ కోరిన భక్తులు
12. కాకా నౌకరి పిల్ల

## ఆదివారము పారాయణము

13. ఆశ్రిత రక్షకుడు
14. మావిశీబాయి- అణ్ణా
15. సప్త శృంగీ దేవత- కాకాజీ
16. ఖాపర్డే దంపతులు

## సోమవారము పారాయణము

17. దాసగణు- హరికథ
18. సాయిబాబా తేజస్సు
19. దక్షిణ- మహిమ
20. మేఘ శ్యాముడు- గంగాస్నానం

## మంగళవారము పారాయణము

21. సమాధానం- సమాధి
22. సాయి నామస్మరణం
23. ఊదీప్రసాదం1
24. భక్తుల కోరికలు

## బుధవారము పారాయణము

25. కలతలు తీర్చిన సాయి
26. సాయిబాబా- జ్వరం
27. తాత్యాకు మరణ సూచన
28. పాము- కప్ప కథ
29. భక్త మహల్సాపతి- బాబా పలుకులు
30. సాయిబాబా ఆరతులు
31. శిరిడీలో దర్శనీయ స్థలాలు

# శ్రీ సాయిబాబా ఏకాదశ సూత్రములు

1. శిరిడీలో ప్రవేశించడమే సర్వదుఃఖ పరిహారం
2. ఆర్తులైతేనేమి, నిరుపేదలైతేనేమి ద్వారకామాయిలో ప్రవేశించి నంతనే సుఖసంపదలు పొందగలరు.
3. ఈ భౌతిక శరీరానంతరం కూడా నేను అప్రమత్తుడినై యుంటాను.
4. సమాధినుంచే నేను సర్వకార్యాలు నిర్వహిస్తాను.
5. నాయందు ఎవరి దృష్టిగలదో, వారియందే నాకటాక్షం కలుగుతుంది.
6. నా భక్తులకు రక్షణ నా సమాధినుండే లభిస్తుంది.
7. సమాధి నుండి నా మానుష శరీరం మాట్లాడుతుంది.
8. మీ భారములను నామీద వేయండి. నేను మోస్తాను.
9. నన్ను ఆశ్రయించిన వారిని, నన్ను శరణు కోరినవారిని అనునిత్యం రక్షించటమే నా కర్తవ్యం.
10. నా సహాయంగాని, సలహానుగాని కోరితే ఆ క్షణమే ఒసంగుతాను.
11. నా భక్తుల గృహాలలో లేమి అనే శబ్దం వినబడదు.

# శ్రీ సాయిబాబా సచ్చరిత్రము

## మొదటిరోజు పారాయణం (గురువారము)

## 1వ అధ్యాయం

## శ్రీ సాయిబాబా జీవితం

తిరుపతి, కాశీవంటి మొదలైన క్షేత్రాలు కొంతమందికే పుణ్యక్షేత్రాలైతే, 'శిరిడీ' మాత్రం అన్ని వర్గాల వారినీ, అన్ని మతాల వారినీ సమతాదృష్టితో చూస్తుంది. ఈ దివ్యక్షేత్రంలో కాలుపెట్టగానే ప్రతివారికీ ఆధ్యాత్మిక ఆత్మానందం కలుగుతుంది. అక్కడ మనస్సుకు శాంతి ఎలా కలుగుతుందో అనుభవించాల్సిందే గాని, వేరేగా చెప్పలేము.

"నీవెవరు?" అని అడిగితే "వేపచెట్టు మూలం నాది" అని చెప్పారు సాయిబాబా. అంటే వేపచెట్టు అనేక రోగాలకు దివ్య ఔషధం. దాని యొక్క నీడ కూడా సర్వరోగాలను పోగొడుతుంది.

ఆయనే మరొకసారి "ఈ అనంతమైన విశ్వమే నేను" అన్నారు. శ్రీ అక్కల్కోట స్వామి మరొక రూపమే శ్రీ సాయిబాబా.

శ్రీ సాయిబాబా శిరిడీలో షష్ఠివర్షాలు (60 సంవత్సరాలు) నివసించినప్పటికీ ఆయన కీర్తి, స్ఫూర్తి మధ్యందిన మార్తాండునిలా అన్ని దిశలా ఆ రోజుల్లోనే వ్యాపించింది.

అటువంటి శ్రీసాయిబాబా అసలు పేరేమిటో, ఊరేమిటో, ఆయన తల్లిదండ్రులెవరో ఎవరికీ అప్పటినుండి ఇప్పటివరకు తెలియదు.

మరి ఆయనతో సన్నిహితులు, హితులు, అహోరాత్రాలూ కలిసి ఉన్న వారు కూడా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు. అయినా నిజానికి భగవంతునికున్న గుణాలన్నీ సంపూర్ణంగా కనిపిస్తాయి.

అలాంటి శ్రీ సాయిబాబా తాను శిరిడీకి చెందిన వాడనే భావన లేకుండా బ్రహ్మాండమంతా నాదే అన్న భావంతో భక్తులకు కన్పించేవాడు.

సర్వమత చైతన్యమే ఆయన నిజమైన తత్త్వమని భక్తులందరూ అనుభవ పూర్వకంగా తెలుసుకుంటూనే ఉన్నారు. భక్తుల గుండెల్లో సింహాసనమై కూర్చున్న శ్రీ సాయిబాబా ఇప్పుడు పెద్ద పెద్ద భవంతులతో, ఎన్నో రకాల అంగళ్ళతో మణిద్వీపంలా వెలుగుతున్న శిరిడీలో రాజమహలు వంటి సమాధిలో సామ్రాట్‌లా శోభిల్లుతూ ఉంటారు.

“ప్రేమతో నా పేరును పలికిన వారి కోరికలన్నీ తీరుస్తాను. వారి భక్తిని పెంచుతాను. వారిని అన్నివిధాలా కాపాడుతాను. ఎవరైతే మనస్ఫూర్తిగా నాపై ఆధారపడ్డారో వారు నా కథలు విన్నప్పుడు ఎక్కువ ఆనందాన్ని పొందుతారు.

నా లీలలను గానము చేయువారికి అంతులేని ఆనందమును, అంతులేని తృప్తిని ఇస్తానని నమ్ము. ఎవరైతే నన్ను వేడుకుంటారో, ఎవరైతే భక్తితో నన్ను పూజిస్తారో, నన్నే తలచుకుంటారో, నా రూపాన్ని తమ మనస్సులో నిలుపుకుంటారో వారిని ఈ దుఃఖ బాధల నుండి విముక్తిని పొందేలా చేస్తాను.

నా పూజనే చేస్తూ, నా లీలలను, చరిత్రను తలచుకుంటూ, ఎప్పుడూ నన్ను గుర్తుంచుకొనువారు ఈ ప్రపంచములో అజ్ఞానులుగా ఎలా మారగలరు? నేను వారికి ఈ ప్రాపంచిక వ్యవహారాలన్నింటినీ మరిపించి మనశ్శాంతిని కలిగిస్తాను.

మనకు ఎక్కడ శాంతి లభిస్తుందో అదే మన గమ్యమని భగవంతుని వ్యాఖ్య. ‘సాయి సాయి’ అనే నామాన్ని గుర్తుంచుకున్నంత మాత్రానే, చెడు

# 7వ అధ్యాయం

## యోగమహిమ

సాయిబాబాని దివ్యపురుషులుగా నమ్మిన వారికి అంతా బంగారమే. ఆయన దివ్యమహిమల్ని తలచుకుంటూ ప్రతినిత్యం గుర్తు చేసుకుంటూ మనస్సును ఆయనకి అంకితం చేసిన వారి జీవన చక్రమే మారిపోతుంది. ఈ లోకమంతా సాయిబాబాయే నిండి ఉన్నారని అనుకున్న వారిదే ధన్యజీవితమౌతుంది.

హంసరాజ్ ఇతడు సాకోరి నివాసి. అతడు ఉబ్బస వ్యాధిగ్రస్తుడు. అతనికి సంతానం కూడా కలగలేదు. తనకున్న ఈ రెండు బాధలనుండి విముక్తుడ్ని చేయమని నాసిక్ నివాసియైన నరసింగ్ అనే దివ్యపురుషుడ్ని వేడుకున్నాడు.

అందుకు నరసింగ్ స్వామి "నిన్ను ఒక పిశాచం ఆవరించుకుని ఉంది. అది పోవాలంటే నీవు శిరిడీ వెళ్ళి సాయిబాబాని దర్శించుకుంటే నీ సమస్య తీరిపోతుంది" అని చెప్పారు.

అతడు ఆ స్వామి చెప్పిన విధంగానే శిరిడీ వెళ్ళి సాయిబాబాను దర్శించి తన బాధను ఆయనకు చెప్పకముందే సాయిబాబా అతని చెంపపై రెండు దెబ్బలు గట్టిగా కొట్టి, "ఓసి దుష్టపిశాచమా! బయటకు పోవే!" అని గట్టిగా అరిచారు. కొన్ని రోజులకి అతని ఉబ్బసవ్యాధి తగ్గిపోయింది. కొన్నాళ్ళకు అతనికి సంతానం కూడా కలిగింది.

ఒకరోజు హరిభావూకార్నిక్ గురుపూర్ణిమ రోజున సాయిబాబాను దర్శించుకుని ఆయన వద్ద శెలవు తీసుకుని మసీదు మెట్లు దిగుతుండగా, బాబాకు ఒక రూపాయి దక్షిణ యిస్తే చాలా బాగుండేదని అనుకున్నాడు.

ఆ తర్వాత అతడు నాసిక్ వెళ్ళి ఒక ఆలయంలోకి వెళుతున్నాడు. గుమ్మం దగ్గర అనేకమంది భక్తుల మధ్య ఉన్న నరసింగ్ మహరాజ్ హరిభావూ చేతిని పట్టుకుని 'భావూ నువ్వు నాకిస్తానన్న రూపాయిని ఇవ్వవూ!" అని అడిగాడు.

హరిభావూ ఆశ్చర్యపోయాడు. తాను శిరిడీలో సాయిబాబాకు ఒక రూపాయి యివ్వాలని అనుకున్నాడు. కాని నరసింగ్‌స్వామి తనను రూపాయి అడగడంలోని ఆంతర్యం గుర్తించాడు. అతడు ఆనందంగా రూపాయిని సమర్పించుకున్నాడు. సాయిబాబా, నరసింగ్‌స్వామి ఒక్కరే అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏమి కావాలి. ఈ జగమంతా ఆ సాయిబాబా మహిమలతో నిండిపోయింది. ఈ విషయం భక్తులు గుర్తించి మసలు కుంటున్నారు.

ఒకనాడు రాధాబాయి దేశ్‌ముఖ్ అనే ఒక ముదుసలి తన స్థిరనివాసమైన సంగమనేరు నుండి శిరిడీ వచ్చి సాయిబాబా వద్ద ఏదైనా ఉపదేశం పొందాలని, అలా జరగనిచో శిరిడీ వదిలి వెళ్లగూడదని నిశ్చయించుకుంది.

కానీ సాయిబాబా ఆమె సంకల్పాన్ని ఆమోదించలేదు. తనకు ఉపదేశం చేయకున్నచో ఇక్కడే ఉపవాస దీక్ష ప్రారంభిస్తానని, ఆమె తన బసనందే ఉపవాస దీక్ష ప్రారంభించింది. ఇలా మూడు రోజులు గడిచాయి. ఆమె వృద్ధురాలు అవడంతో ఆహారం, నీరు లేకపోవడం వలన బాగా నీరసించిపోయింది. విషయం తెలుసుకున్న సాయిబాబా ఆమెను మసీదుకు పిలిపించాడు.

ఆమెతో సాయిబాబా "తల్లీ! నీవు ఎందుకు ఇంత పట్టుదలకు పోతున్నావు? నా మీద దయవుంచి నేను చెప్పేది శ్రద్ధగా విను. నేను నా గురువుగారికి చాలాకాలం సేవలు చేశాను. కాని, ఆయన నాకు ఎటువంటి మంత్రములు చెప్పలేదు. అటువంటప్పుడు నేను మాత్రం ఏమని నీకు ఉపదేశాన్ని ఇవ్వగలను? నేను ప్రతిరోజూ గురువుగారికి సేవచేస్తూ, ఆయన వద్ద ఉపదేశాన్ని పొందుటకు నిశ్చయించుకున్నాను. వారినే ధ్యానించేవాడను. రాత్రింబవళ్ళు నిద్రాహారములు మానివేసి నిరంతర ధ్యానములోనున్న ఆయన్నే తదేకంగా చూస్తుండేవాడిని. వారు తమ శిష్యుల నుండి రెండే రెండు వస్తువులు ఆశించేవారు. ఒకటి గురువునందు శ్రద్ధ, రెండవది ఓర్పు. గురువుగారి పట్ల శ్రద్ధతో ఉండటం ఎంత అవసరమో, ఆయన్ని అనుగ్రహం

# 12వ అధ్యాయం

## కాకా నౌకరిపిల్ల

ఒకనాడు సాయిబాబా భక్తుడగు దాసగణు 'ఈశావాస్యోపనిషత్తు'ని మరాటీ భాషలో వ్రాయడం మొదలుపెట్టాడు. కాని, దానిలోని సారాంశము గ్రహించలేక అతడు తను వ్రాసిన దానితో తృప్తిపడలేకపోయాడు.

అతడు దాని గురించి కొంతమంది మేధావులతో చర్చించాడు. కాని వారు కూడా అతని సందేహాలను తీర్చలేకపోయారు. చివరకు ఈశావాస్యోపనిషత్తు గురించి సాయిబాబాయే వివరించగలరని భావించి ఆయన దగ్గరకు వెళ్ళి తన సందేహాలను మొరపెట్టుకున్నాడు.

అప్పుడు సాయిబాబా అతన్ని ఆశీర్వదించి "నీ సందేహాలన్నీ విలేపార్లేలోని కాకాసాహెబ్ దీక్షితుని ఇంటిలోని పనిపిల్ల తీరుస్తుంది" అని చెప్పారు.

అక్కడున్న వారంతా ఆయన మాటలు విని ఆశ్చర్యపోయారు. పెద్దపెద్ద మేధావులకే అర్థంగాని ఈశావాస్యోపనిషత్‌లోని సందేహాలను ఒక పనిపిల్ల, ఏమాత్రం భాషాజ్ఞానం లేని పనిపిల్ల ఈ విషయాల గురించి ఎలా చెప్పగలదు అని అనుకున్నారు.

కానీ దాసగణు సాయిబాబా మాటలందు పూర్తి విశ్వాసముతో, నమ్మకముతో శిరిడీ నుండి విలేపార్లేకు చేరుకుని, కాకాసాహెబ్ దీక్షితుల వారి ఇంటిలో మకాం చేశాడు.

మరుసటిరోజు ఉదయం దాసగణు నిద్రలేచేసరికి, కాకాసాహెబ్ గారి పనిమనిషి నామ్యా చెల్లెలు. ఆమె చాలా చిన్నపిల్ల. ఆ అమ్మాయి ఒక చక్కని పాట పాడుకుంటూ ఇంటిలోని పనిచేస్తుంది.

ఆమె ఆ పాటలో ఒక ఎర్రచీర గురించి వర్ణిస్తూ, ఆ చీర చాలా బాగుందని, చక్కని అల్లికలతో ఎంత అందంగా ఉందని, దాని అంచులు కూడా బాగున్నాయని చెబుతూ పాడుకుంటుంది. ఆమెలోని సంతోషాన్ని చూచి దాసగణు చాలా బాధపడ్డాడు. ఆ తర్వాత రోజు రావ్‌బహద్దూర్ ఎమ్.వి.

# 17వ అధ్యాయం

## దాసగణు - హరికథ

సాయిబాబాను ఎప్పుడూ భక్తిప్రేమలతో గుర్తుంచుకోవాలి. ఎందుకంటే సాయిబాబా ఎప్పుడూ తమ ఆత్మరూపంలోనే ఉండి, అందరకూ మేలు చేయుటకు సిద్ధంగా ఉన్నారు. వారిని స్మరించుటయే జీవన్మరణమైన సంసారమనే చిక్కుముడిని విప్పే ఉపాయం. ఇది అన్నింటికంటే చాలా శ్రేష్టమైన, సులభమైన సాధనము.

దీనిలో వ్యయప్రయాసలు లేవు. కొద్దిగా శ్రమతో గొప్ప ఫలితాన్ని పొందవచ్చు. అందువల్ల ఇక ఆలస్యం చేయకుండా మన దేహంలో పటుత్వం ఉన్నంత వరకు ప్రతి నిమిషం ఈ సాధనము కోసం ప్రయత్నించాలి.

సద్గురువు సాయిబాబాను నమ్మి కొలిచినచో ఆయన ఈ సంసారబంధం నుండి తప్పించగలరు. భక్తుల అంతరంగంలో గల భక్తి ప్రేమలను బట్టి సద్గురువు వారికి జ్ఞానాన్ని శాశ్వతంగా ప్రసాదిస్తారు.

సాయిబాబా సామాన్య మానవుని వలె కనిపించినప్పటికి, ఆయన చర్యలను బట్టి అసాధారణ బుద్ధి కలవారని తెలియవస్తుంది. ఆయన చేస్తున్నదంతా తమ భక్తుల మేలుకోసమే. ఆయన తన భక్తులకు యోగాభ్యాసాలు గాని, మంత్రోపదేశములు గాని ఉపదేశించలేదు.

'సాయి, సాయి' అనే నామాన్ని మాత్రం గుర్తుంచుకోమన్నారు. అలా చేస్తే వారు అనేక బంధాల నుండి విముక్తులై స్వాతంత్ర్యం పొందుతారని చెప్పారు.

మహాత్ముల కథలను వినడం కష్టమైన పనికాదు. ఇది చాలా సులభమైంది. కనుక మహాత్ముల కథలను చదవండి, వినండి వాటిలోని సారాంశాన్ని గ్రహించండి. ఇలా చేస్తే బ్రాహ్మణులే కాకుండా ఇతర కులాల వారు కూడా పవిత్రులవుతారు.

ఈ ప్రాపంచిక బాధ్యతలను విస్మరించి మీ మనస్సును సాయిబాబాకు అర్పించండి. వారి కథలను వినండి. వారు తప్పకుండా మనల్ని

# 18వ అధ్యాయం

## సాయిబాబా తేజస్సు

తన జీవిత పరమార్థాన్ని పొందడానికి గురువు పాదాలనే ధ్యానించాలి గాని ఇంకొక మార్గం లేదని వారికి తెలుసు.

నెలలో వచ్చే కృష్ణ పక్షము నాటినుండి వెన్నెల క్రమక్రమంగా తగ్గిపోతుంది. చివరకు అమావాస్యనాడు చంద్రుడు కనబడడు. వెన్నెల కూడా ఉండదు. శుక్లపక్షము ప్రారంభమవగానే జనులు చంద్రున్ని చూడటానికి వేగిరపడతారు.

మొదటిరోజు చంద్రుడు కనిపించడు. రెండవరోజు కూడా సరిగా కనిపించడు. అప్పుడు రెండు చెట్టుకొమ్మల మధ్యలోంచి చూడమని చెబుతారు.

జనులు ఆత్రుతతో ఏకధ్యానంతో ఆ రెండు చెట్టుకొమ్మల మధ్యనుంచి చూసినప్పుడు దూరంగా ఉన్న చంద్రుని ఆకారం ఒక గీతలాగా కనిపిస్తుంది. దాన్ని చూసిన జనులు ఆనందపడతారు.

ఈ విధంగానే సాయిబాబా తేజస్సును చూద్దాము. సాయిబాబా కూర్చున్న విధానం చూడండి. ఆ కూర్చున్న భంగిమ ఎంత అందంగా ఉంది! ఆయన కాళ్ళను ఒకదానిపై ఇంకొకటి వేసుకున్నారు.

తమ ఎడమ చేతిని కుడికాలుపై వేసుకున్నారు. కుడికాలి బొటనవేలుపై ఎడమచేయి చూపుడువేలు, మధ్యవేలు ఉన్నాయి. ఇలా కూర్చున్న విధానం చూస్తుంటే సాయిబాబా మనకు ఏవో విషయాలను చెప్పాలని నిశ్చయించుకున్నట్లుంది.

“నా వెలుగును చూడాలంటే అహంకారాన్ని విడిచిపెట్టి చాలా అణుకువతో చూపుడు వేలుకు, మధ్యవేలుకు మధ్యలోగల బొటనవేలిపై మీ దృష్టిని సారిస్తే నా వెలుగును చూడడలరు. ఇది మీ భక్తికి సులభమైన దారి”.

సాయిబాబా నివాసం ఉండటం వలన శిరిడీ ఒక యాత్రాస్థలమయింది. అన్ని గ్రామాలనుండి జనులక్కడకు వస్తున్నారు. పేదవారు, గొప్పవారు కూడా

అనేక విధాల మేలు పొందుతున్నారు. సాయిబాబా యొక్క అనంతప్రేమను, ఆశ్చర్యకరమైన వారి జ్ఞానాన్ని, ఆయన సర్వాంతర్యామి తత్త్వాన్ని ఎవరు వర్ణించగలరు ?

వీటిలో ఒకదాన్ని గాని, అన్నింటిని గాని అనుభవించినవారు ధన్యులు. ఒక్కోసారి ఆయన నీతికథలు చెప్పేవారు. ఇంకోసారి హాస్యం, తమాషా చేయడంలో మునిగిపోయేవారు. ఈ విధంగా ఆయన సందర్భాన్ని బట్టి బోధించేవారు. వర్ష బిందువులను లెక్కించవచ్చు. తోలుసంచిలో గాలిని మూయవచ్చు. కాని సాయిబాబా లీలలను తెలుసుకోలేము.

సాధారణంగా అందరూ హాస్యాన్ని, చమత్కార సంభాషణమన్న ఇష్టపడతారు. గాని, తాము హాస్యాల పాలుకావడానికి ఇష్టపడరు. కాని సాయిబాబా చమత్కార మార్గం వేరు. అది అభినయంతో చెప్పినప్పుడు చాలా ఆనందంగా, నీతిదాయకంగా ఉండేది. కనుక జనులు తాము వెక్కిరింతల పాలైనప్పటికీ అంతగా కలత చెందేవారు కారు. దీన్ని అనుభవించినవారు సులభంగా మోక్షానందాన్ని పొందుతారు.

ఎల్లప్పుడూ సాయిబాబా కరుణామయులు. మనకు కావలసింది ఆయనందు మనఃపూర్వకమైన భక్తి. భక్తులకు ఖచ్చితమైన నమ్మకం, భక్తి ఉన్నప్పుడు వారి కోరికలన్నీ తొందరగా తీరుతాయి.

ఈ ప్రపంచంలో కనిపించే ప్రతి పదార్థము భగవంతుని మాయతో సృష్టించబడినవి. ఈ పదార్థాలు నిజంగా లేవు. నిజంగా ఉంది ఒకే ఒకటి అది భగవంతుడు. చీకటిలో తాడును చూసి పామనుకున్నట్లు, ఈ ప్రపంచంలో కనిపించే పదార్థాలు బయటకు కనిపించవు.

కాని అంతర్గతంగా ఉన్న నిజాన్ని తెలుసుకోలేము. సద్గురువే మన బుద్ధి అనే కనులను తెరిపించి పదార్థాలను సరిగా చూసేటట్లు చేస్తారు. మనకు కనిపిస్తుంది. నిజరూపం కాదని గ్రహించాలి. కాబట్టి సద్గురువునే అసలైన దృష్టిని కలుగచేయమని ప్రార్థిద్దాము.

సద్గురువు పాదాలను కడగడానికి ఆనందభాష్పాలనే వేడినీళ్ళను ఉపయోగిద్దాం. స్వచ్ఛమైన ప్రేమయనే గంధాన్ని వారి శరీరానికి పూద్దాం.

# 28వ అధ్యాయం

## పాము - కప్ప కథ

ఒకరోజు సాయిబాబా ఇలా చెప్పాసాగారు.

ఒకనాడు ఉదయం అల్పాహారం తీసుకున్న తర్వాత, నెమ్మదిగా నడుస్తూ ఒకనది ఒడ్డుకు వెళ్ళాను. ఆ నదిలో స్నానం చేసి విశ్రాంతిగా కూర్చున్నాను. చిలుమును తాగడానికి తయారుచేస్తుండగా ఒక కప్ప బెకబెక మనడం వినిపించింది. ఇంతలో ఒక బాటసారి వచ్చి నా పక్కన కూర్చున్నాడు.

నాకు నమస్కారం చేసి తన ఇంటికి భోజనానికి రమ్మన్నాడు. అతడే చిలుమును వెలిగించి నాకు అందించాడు. ఆ కప్ప మళ్ళీ బెకబెకమనడం వినిపించింది. అతడు అదేంటో తెలుసుకోవాలనుకున్నాడు.

"ఒక కప్ప తన గతజన్మ పాపఫలాన్ని అనుభవిస్తుంది" అని చెప్పాను. అప్పుడు అతను తనే స్వయంగా వెళ్ళి చూస్తానని వెళ్ళాడు. అక్కడ ఒక కప్ప పామునోట చిక్కివుంది. తర్వాత అతడు నా దగ్గరకు వచ్చి కొన్ని నిమిషాలలో పాము కప్పను మింగుతుందని చెప్పాడు. "లేదు అలా జరుగదు. నేనే దాని రక్షకుడిని. ఆ పాముచేత కప్పనెలా తినిపిస్తాను? దానినెట్లా విడిపాస్తానో చూడు" అని నేనన్నాను. మేము ఆ స్థలానికి వెళ్ళాం. అతడు భయపడి నన్ను కూడా దగ్గరకు వెళ్ళవద్దని హెచ్చరించాడు.

బాబా ముందుకు వెళ్ళి "ఓ వీరభద్రప్పా! నీ శత్రువు చెన్నబసవప్ప కప్ప జన్మనెత్తి పశ్చాత్తాప పడుతున్నాడు కదా? నీవు పాము జన్మ ఎత్తినప్పటికి అతనిమీద శత్రుత్వంతో ఉన్నావా? మీ ద్వేషాలను వదలి శాంతించు" అని చెప్పాను.

ఈ మాటలు విన్న పాము కప్పను వదిలి నీటిలో మునిగి మాయమైంది. కప్ప కూడా గంతువేసి చెట్ల పొదలలో దాక్కుంది. బాటసారి ఆశ్చర్యపడి "మీరన్నమాటలకు పాము కప్పనెలా వదిలి మాయమైంది? ఈ వీరభద్రప్ప ఎవరు? చెన్నబసవప్ప ఎవరు? వారి శత్రుత్వానికి కారణం ఏమిటి?" అని అతడు ప్రశ్నించాడు.

# 29వ అధ్యాయము

## భక్త మహల్సాపతి - బాబాపలుకులు

సాయిబాబాతో భగత్ (భక్తా) అని పిలిపించుకున్న ఏకైక వ్యక్తి మహల్సాపతి. తన నిరుపేదరికాన్నే గొప్ప సాధనగా చేసుకుని సాయిబాబాకు ఎంత సన్నిహితంగా మెలిగినా వారి ప్రేమను కరుణను తప్ప లౌకిక సంపదల్ని కోరని ధన్యజీవి మహల్సాపతి.

తన జీవిత పర్యంతం రాత్రిపూట సాయిబాబా సాన్నిధ్యంలో ఉంటూ నిద్రను త్యాగం చేసి గురుసేవ చేసుకున్న అదృష్టవంతుడు మహల్సాపతి.

'భగత్! నీ కందరూ కూతుళ్ళే కదా! కొద్దిరోజులు నీవు ఇంట్లోనే గడుపు. తప్పకుండా నీకు కుమారుడు కలుగుతాడు" అని సాయిబాబా బలవంతం చేసారు.

మహల్సాపతి కొన్నాళ్ళు ఇంట్లోనే గడిపారు. అలా జన్మించిన వారే మార్తాండ మహారాజు వీరి బాల్యం సాయిబాబా సాన్నిధ్యంలో ఆ మసీదు మట్టిలో ఆనందంగా ఆట, పాటలతో గడిచింది. ఆయన సాయిబాబా గురించి తన అనుభవాల్ని ఇలా చెప్పారు.

"నేను మానాన్న మహల్సాపతితో కలిసి సాయిబాబాను సేవించి, సాయిబాబాకు నైవేద్యమిచ్చి, ఆ తర్వాత కిళ్ళీ ఇచ్చేవాడిని. అదయ్యాక పుక్కిలించి నోరు కడుక్కోవడానికి సాయిబాబాకు నీళ్ళిచ్చేవాడిని.

నేను చిలుం నింపి మా నాన్నకిస్తే ఆయన దాన్ని సాయిబాబాకిచ్చేవారు. నేను శంఖం ఊదే వాడిని. రాత్రిపూట శేజారతి అయిపోయాక నేను ఒకరోజు మసీదులోనూ, మరోరోజు చావడిలోనూ పడక ఏర్పాటు చేసేవాడిని.

సాయిబాబా పడుకోవడం కూడా తమాషాగా ఉండేది. తన చేతిని తలగడగా చేసుకుని కొంచెంసేపు విశ్రాంతి తీసుకునేవారు. మానాన్న ఆయన కాళ్ళు నొక్కేవారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Saibaba+Sachcharitra**

* * *